APTEL/26/A4269

అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ బుధవారం 04 నవంబర్ 2026 సంపుటి: 01 సంచిక :158 పేజీలు : 04 వెల: 2-00/-

పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ కైవసం.. 13,875 ఓట్ల మెజారిటీతో భారీ గెలుపు



ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి దూసుకుపోతోంది. వైసీపీపై ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ కూటమి అభ్యర్థులు విజయ ఢంకా మోగిస్తున్నారు. ఇప్పటికే అనేక మున్సిపాలిటీలను సొంతం చేసుకున్న టీడీపీ.. తాజాగా పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠాన్నీ కైవసం చేసుకుంది.

కడప జిల్లా: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి దూసుకుపోతోంది. వైసీపీపై ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ కూటమి అభ్యర్థులు విజయ ఢంకా మోగిస్తున్నారు. ఇప్పటికే అనేక మున్సిపాలిటీలను సొంతం చేసుకున్న టీడీపీ.. తాజాగా పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠాన్నీ దక్కించుకుంది. మిగతా..2లో

సైబర్ నేరాల నియంత్రణకు జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ



సైబర్ నేరాల నియంత్రణకు జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. సైబర్ నేరాలు జరగకముందే అడ్డుకోవాలని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లకు చెక్‌పెట్టేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

హైదరాబాద్, నవంబరు 3 : సైబర్ నేరాల నియంత్రణకు జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. సైబర్ నేరాలు జరగకముందే అడ్డుకోవాలని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లకు చెక్‌పెట్టేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈరోజు (మంగళవారం) 14 రాష్ట్రాల సైబర్ పోలీసు అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డీజీపీ కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లో జరిగిన జాయింట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ టీమ్ సమావేశంలో మిగతా..2లో

తీరం దాటిన 'మురసు' తుపాను - కొన్ని గంటల పాటు భారీ వర్షాలు, ఈదురుగాలులు




- మురసు తుపాను ఒంగోలు సమీపంలో ఇవాళ ఉదయం తీరం దాటింది.
- ఈ క్రమంలో కొన్ని గంటల పాటు భారీ వర్షాలు, ఈదురుగాలుల వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

అమరావతి : రాష్ట్రాన్ని మురసు తుపాను వణికిస్తోంది. ఒంగోలు సమీపంలో ఇవాళ ఉదయం తీరం దాటింది. అలానే ఈ తీవ్ర తుపాను క్రమంగా బలహీనపడుతోంది. ఈ క్రమంలో కొన్ని గంటల పాటు భారీ వర్షాలు, ఈదురుగాలుల వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

స్థానిక ఎన్నికల ఫలితాలు వస్తున్నాయి.. ఇది సుపరిపాలనకు దక్కిన విజయం

- స్థానిక ఎన్నికల ఫలితాలపై స్పందించిన సీఎం చంద్రబాబు
- సుపరిపాలనను చూసే ప్రజలు కూటమికి ఓటేశారని వెల్లడి
- రాజకీయాల కన్నా ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత అని ఉద్ఘాటన
- అమరావతి, పోలవరం పనులను వేగవంతం చేశామని వివరణ
- ప్రజలు మెచ్చే పాలన అందించడమే తమ లక్ష్యమని స్పష్టీకరణ



అమరావతి: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు స్పందించారు. వెలువడుతున్న ఫలితాల్లో అధికార కూటమి స్పష్టమైన ఆధిక్యం దిశగా పయనిస్తోందని తెలిపారు. సాయంత్రానికి పూర్తిస్థాయి ఫలితాలు వెలువడి, మరింత స్పష్టత రానుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఎన్నికల ఫలితాలు తమ ప్రభుత్వ సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని ఆయన అభివర్ణించారు. "మేం చేస్తున్న సుపరిపాలనను మెచ్చి, మా పనితీరును గమనించే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారు. 'గుడ్ పాలిటిక్స్, గుడ్ గవర్నెన్స్' అనేదే నా ప్రాధాన్యత. రాజకీయమా, ప్రజల సమస్యల పరిష్కారమా అంటే.. మిగతా..2లో

పిఠాపురం మున్సిపాలిటీలో జనసేన హవా.. ఒక స్థానంలో టీడీపీ రెబెల్ గెలుపు!



- పిఠాపురం మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఆధిక్యం
- ఇప్పటి వరకు వెలువడిన ఎనిమిది వార్డుల ఫలితాలు
- రెండు చోట్ల స్వతంత్ర అభ్యర్థుల గెలుపు

అమరావతి: పిఠాపురం మున్సిపల్ ఎన్నికల్లో జనసేన సత్తా చాటుతోంది. మొత్తం 36 వార్డులకు గాను ఇప్పటి వరకు 8 వార్డుల్లో ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో జనసేన 4, టీడీపీ ఒక స్థానంలో జయకేతనం ఎగురవేశాయి. ఒక వార్డులో టీడీపీ రెబెల్ అభ్యర్థి గెలుపొందారు. రెండు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. టీడీపీ రెబెల్ అభ్యర్థి గెలుపు స్థానికంగా సంచలనంగా మారింది.

వార్డుల వారీగా విజేతల వివరాలు: మిగతా..2లో

ఖరామ మందిరం విరాళాల చోరీ కేసును నీరుగార్చే ప్రయత్నం సుప్రీం కోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలి

అయోధ్య రామ మందిరం విరాళాల చోరీపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర విచారణ జరపాలని కాంగ్రెస్ తరపున జైరాం రమేశ్ డిమాండ్ చేశారు.



ఢిల్లీ : అయోధ్య శ్రీరామ జన్మభూమి ఆలయానికి భక్తులు సమర్పించిన విరాళాల చోరీ కేసులో బీజేపీ నేతృత్వంలోని ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ మండిపడింది. ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ పూర్తయిందని, 8 మందిపై ఛార్జ్ షీట్ దాఖలు చేశామని ప్రభుత్వం ప్రకటించడాన్ని ప్రశ్నించింది. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నేత, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జి జైరాం రమేశ్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఆలయ ట్రస్టులో కీలక బాధ్యతలు నిర్వహించిన ఉన్నతాధికారుల పాత్రను పరిశీలించకుండానే కేసును ముగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని, ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర, నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రోజు ఆయన ఎక్స్‌లో ఒక సుదీర్ఘ ప్ట్ పెట్టారు. పార్లమెంట్ స్పెషల్ సెషన్, నియోజకవర్గాల పునర్విభజన అంశంపైనా ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. మిగతా..2లో

ఇరు దేశాల మధ్య సంబంధాలు కాలపరీక్షకు తట్టుకుని నిలబడ్డాయ్



- ★ భారత్‌తో సంబంధాల గురించి ఇండియాలోని రష్యా రాయబార కార్యాలయ ప్రతినిధి కీలక వ్యాఖ్యలు చేశారు.
- ★ ఇరు దేశాల సంబంధాలు కాలపరీక్షకు నిలబడ్డాయని తెలిపారు.

వందలాది చిన్న సిటీలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాలి

- దేశంలోని వందలాది చిన్న పట్టణాలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా మార్చాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.
- పుణె మెట్రో ప్రాజెక్టు ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈకీలక వ్యాఖ్యలు చేశారు.



ఢిల్లీ: మన దేశంలోని వందలాది చిన్న పట్టణాలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాలు కేవలం నివసించే ప్రదేశాలు మాత్రమే కాదని, దేశ ఆర్థిక కార్యకలాపాలకు అవి ప్రధాన కేంద్రాలని ఆయన నొక్కి చెప్పారు. రూ.21,800 కోట్లతో నిర్మించిన పుణె మెట్రో ప్రాజెక్టును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. పింక్ లైన్ అని పిలిచే పూణె మెట్రో లైన్ 3ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగానే ఆయన పట్టణాభివృద్ధి గురించి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి మిగతా..2లో

హైదరాబాద్‌లో అమిత్ షాను కలిసిన చిరంజీవి, రామ్ చరణ్



- కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో చిరంజీవి, రామ్ చరణ్ భేటీ
- ఏఐ డీప్‌ఫేక్, మార్ఫింగ్ సమస్యపై అమిత్ షాకు వివరించిన వైనం
- కఠిన చట్టాలు తెస్తామని, కఠిన చర్యలు తీసుకుంటామని అమిత్ షా హామీ
- ఈ అంశంపై లిఖితపూర్వక వినతిపత్రం ఇవ్వాలని చిరంజీవికి సూచన
- సమన్వయ బాధ్యతలు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి అప్పగింత

హైదరాబాద్ : కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్

తుమ్మిడిహట్టి బ్యారేజ్‌పై సీఎం రేవంత్ సమీక్ష.. ముంపు భూములకు పరిహారంపై స్పష్టత

- తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు.
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైన సీఎం..
- ప్రాజెక్టు పురోగతి, మహారాష్ట్రతో సమన్వయం, ముంపు సమస్యలు, పరిహారం తదితర అంశాలపై చర్చించారు.

హైదరాబాద్: తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు.



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైన సీఎం.. ప్రాజెక్టు పురోగతి, మహారాష్ట్రతో సమన్వయం, ముంపు సమస్యలు, పరిహారం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. ప్రాజెక్టు కారణంగా మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. గతంలో రెండు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందాలు, ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని కీలక పత్రాలను ఆ రాష్ట్ర అధికారులకు అందజేయాలని రేవంత్ స్పష్టం చేశారు. అలాగే, ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. పరిహారం చెల్లింపుల కోసం అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో మిగతా..2లో

కేసీఆర్ హయాంలో తెలంగాణ సొత్తును కొల్లగొట్టారు.. మంత్రి పొంగులేటి ధ్వజం



- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- బీఆర్ఎస్ హయాంలో తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణను ఏలి పేదోళ్ల కష్టాలు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.

ఖమ్మం జిల్లా, నవంబరు 3 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణను ఏలి పేదోళ్ల కష్టాలను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. వారి స్వార్థానికి, స్వలాభానికి రాష్ట్ర సొత్తును ఆ దొరలు కొల్లగొట్టి, ప్రజలను పేదవాళ్లుగా చేశారని ఆగ్రహించారు. (మంగళవారం) ఖమ్మం రూరల్ మండలం మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

పిఠాపురం మున్సిపాలిటీలో జనసేన హవా..

ఒక స్థానంలో టీడీపీ రెబెల్ గెలుపు!

1వ వార్డు – వజ్రపు వెన్నెల (స్వతంత్ర అభ్యర్థి)
2వ వార్డు – కామేశ్వరి (టీడీపీ)
3వ వార్డు – బొజ్జ వెంకటేశ్వరరావు (జనసేన)
5వ వార్డు – కొత్తపల్లి పద్మ (జనసేన)
6వ వార్డు – శిరీష (జనసేన)
7వ వార్డు – కరణం రుద్రయ్య (జనసేన)
8వ వార్డు – పాలికా పద్మరాణి (స్వతంత్ర అభ్యర్థి)
9వ వార్డు – మోర్తా చిన్నపండు (టీడీపీ రెబెల్).

తుమ్మిడిహట్టి బ్యారేజ్‌పై సీఎం రేవంత్ సమీక్ష..

ముంపు భూములకు పరిహారంపై స్పష్టత

అందుబాటులో ఉంచుతామని రేవంత్ స్పష్టం చేశారు. ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సర్వే నిర్వహించినా అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. సర్వే ప్రక్రియకు అవసరమైన సహకారం అందించాలని, మహారాష్ట్ర అధికారులకు ఎప్పటికప్పుడు పూర్తి సమాచారాన్ని అందించాలని అధికారులను ఆజ్ఞాపించారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో అంతర్రాష్ట్ర సమన్వయానికి ప్రాధాన్యత ఇస్తూ, మహారాష్ట్రతో చర్చలను నిరంతరం కొనసాగించాలని సీఎం సూచించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై స్పష్టతతో ముందుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి తాజా ఆదేశాలతో తుమ్మిడిహట్టి బ్యారేజ్ ప్రాజెక్టుకు సంబంధించి మహారాష్ట్రతో చర్చలు, ముంపు భూముల సర్వే, పరిహారం చెల్లింపు అంశాలు మరోసారి ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

హైదరాబాద్‌లో అమిత్ షాను

కలిసిన చిరంజీవి, రామ్ చరణ్

సోమవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. బీజేపీ మహా పాదయాత్రలో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన అమిత్ షాను, బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో వారు కలిశారు. చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న ఓ తీవ్రమైన సమస్యను చిరంజీవి ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం సినీ ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని, వారి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఏఐ టెక్నాలజీని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. డీప్‌ఫేక్, మార్ఫింగ్ ద్వారా అసభ్యకరమైన, అభ్యంతరకరమైన కంటెంట్‌ను సృష్టిస్తున్నారని, దీనివల్ల కళాకారులు, ముఖ్యంగా నటీమణులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని వివరించారు. టాలీవుడ్‌తో పాటు యావత్ భారత సినీ పరిశ్రమ తరపున ఈ సమస్యపై కఠినమైన చట్టాలు తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు. చిరంజీవి చెప్పిన విషయాలను అమిత్ షా సావధానంగా విన్నారు. ఈ సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న ఆయన, దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. టెక్నాలజీని దుర్వినియోగం చేసి కళాకారులు, మహిళల గౌరవానికి భంగం కలిగించే వారిపై కఠినమైన మార్గదర్శకాలు, శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ విషయంపై పూర్తి వివరాలతో లిఖితపూర్వక వినతిపత్రం సమర్పించాలని చిరంజీవికి అమిత్ షా సూచించారు. దీనికి సంబంధించిన సమన్వయ బాధ్యతలను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి అప్పగించారు. హోంమంత్రి సానుకూలంగా స్పందించడంపై చిరంజీవి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకునే చర్యలతో చిత్ర పరిశ్రమకు త్వరలోనే ఊరట లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ భేటీలో చిరంజీవి అమిత్ షాను శాలువాతో సత్కరించి, మెమెంటోను బహూకరించారు.

పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ కైవసం..

13,875 ఓట్ల మెజారిటీతో భారీ గెలుపు

13,875 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి గీతాకుమారి ఘన విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి వైఎస్ ప్రమీలను చిత్తు చేస్తూ ఆమె గెలుపొందారు. మొత్తం 40 వార్డుల్లో 34 చోట్ల టీడీపీ, 2 చోట్ల బీజేపీ, 3 చోట్ల వైసీపీ, 1 చోట జనసేన అభ్యర్థులు గెలుపొందారు. కాగా, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరడం చర్చనీయాంశంగా మారింది. దీంతో కూటమి శ్రేణులు స్థానికంగా పెద్దఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. మరోవైపు, కడప జిల్లాలో ఇప్పటికే బద్వేల్, రాజంపేట, రాయచోటి, మైదుకూరు మున్సిపాలిటీను టీడీపీ కైవసం చేసుకుంది. ఎర్రగుంట్ల మున్సిపాలిటీని బీజేపీ గెలుచుకుంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని కూటమి పార్టీల్లో ఉత్సాహం నెలకొంది. ఆయా ప్రాంతాల్లో నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

సైబర్ నేరాల నియంత్రణకు

జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ

డీజీపీ పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. కేంద్ర హోంశాఖ సమన్వయంతో ఎ+జూదీ అధికారులు ఈ సమావేశం నిర్వహించారు.

ఆర్ఐఎల్ మార్కెట్ క్యాప్ రూ.1.8 లక్షల కోట్లు అప్

సైబర్ నేరం వ్యవస్థీకృత నేరంగా మారింది: డీజీపీ

14 రాష్ట్రాల నుంచి 45 మంది పోలీసు, దర్యాప్తు అధికారులు హాజరయ్యారు. ఈ భేటీలో జున, జదీ×, =దీ×, ణమీ సహా 11 కేంద్ర సంస్థల ప్రతినిధుల పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరాల ఫిర్యాదులు 24 శాతం పెరిగినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలో మాత్రం సైబర్ నేరాల ఫిర్యాదులు 3 శాతం తగ్గాయని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు వివరించారు. ప్రధాని కార్యాలయం నిర్వహించిన గత రెండు సమీక్షల్లో తెలంగాణకు మొదటి స్థానం వచ్చిందని చెప్పుకొచ్చారు. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ పనితీరును డీజీపీ సీవీ ఆనంద్ వివరించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై డీజీపీ కీలక వ్యాఖ్యలు చేశారు. సైబర్ నేరం ఇప్పుడు వ్యవస్థీకృత నేరంగా మారిందని తెలిపారు.

దేశవ్యాప్తంగా ఏకీకృత చర్యలు అవసరం..

నేరం జరిగిన తర్వాత డబ్బు రికవరీ చేయడం కాదని.. నేరం జరగకముందే అడ్డుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. నేరగాళ్లకు బాధితులు, ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాలు అందకుండా చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణకు దేశవ్యాప్తంగా ఏకీకృత చర్యలు అవసరమని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సమావేశంలో వచ్చిన సిఫార్సులను ఫీల్డ్‌కి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు. సైబర్ నేరాల నివారణ, అంతర్రాష్ట్ర ముఠాలను కట్టడి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. మహిళలు, పిల్లలపై జరుగుతున్న ఆన్‌లైన్ నేరాలపై నిఘా ఉంచామని పేర్కొన్నారు.

మ్యూల్ బ్యాంకు ఖాతాలను నియంత్రించాలి..

ఏఐ ఆధారిత నేరాల గుర్తింపు, మ్యూల్ బ్యాంకు ఖాతాలను నియంత్రించాలని డీజీపీ సూచించారు. బ్యాంకులు, టెలికాం, డిజిటల్ వేదికల సమన్వయంతో ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. సైబర్ నేరగాళ్లపై ఉమ్మడి అంతర్రాష్ట్ర ఆపరేషన్లు నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. నోడల్ అధికారులు, ప్రత్యేక ఎస్కలేషన్ ప్రోటోకాల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాలపరిమితితో కూడిన కార్యాచరణ కోసం ఓ ప్రణాళికను రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

ఒకే వేదికపై ఎప్పుడూ నిరసనలంటే ఎలా?'

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

పండుగల సీజన్‌లో నిరసనల పేరుతో ఒకే ప్రాంతాన్ని నిరవధికంగా ఆక్రమించుకోవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆందోళనలు చేపట్టేందుకు ప్రతి ఒక్కరికీ హక్కు ఉన్నప్పటికీ, వాటికి నిర్దిష్ట సమయంతోపాటు కాలపరిమితి ఉండాలని పేర్కొంది. రైతులు, జర్నలిస్టులు, ఇతర వర్గాల వారు కూడా తమ సమస్యలపై నిరసన తెలిపేందుకు అవకాశం ఉండాలని వ్యాఖ్యానించింది. దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కొనసాగుతున్న ఆందోళనల వల్ల వ్యాపారాలు దెబ్బతింటున్నాయని వ్యాపార సంఘాలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా మంగళవారం నాడు న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సీఈసీకి వ్యతిరేకంగా, ఓట్ చోరీ ఆరోపణలపై ప్రతిపక్షాలు చేపట్టిన నిరసనల కారణంగా పండుగల సమయంలో వ్యాపారాలు నష్టపోతున్నాయని వ్యాపార సంఘాలు ఇటీవల కోర్టును ఆశ్రయించాయి. ఆందోళనలను నిలిపివేయాలని, పండుగల సీజన్‌లో నిరసనలపై ఆంక్షలు విధించాలని కోరాయి. ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి. మోహనతో కూడిన ధర్మాసనం, కేంద్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేసింది.

'ఒకే వేదికపై ఎల్లకాలం నిరసనలు ఎలా?'

విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక నిరసన కోసం కేటాయించిన ప్రాంతాన్ని ఎల్లకాలం ఒకే వర్గం ఆధీనంలో ఉంచుకోవడానికి వీల్లేదని అన్నారు. అలా అయితే ఇతర సమస్యలపై ఆందోళనలు చేయాలనుకునే రైతులు, జర్నలిస్టులు, ఇతర వర్గాలు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే వాటికి నిర్దిష్ట సమయం, కాలపరిమితి ఉండాలని స్పష్టం చేశారు. నిరసనలకు అనుమతి ఇచ్చినంత మాత్రాన ఆ ప్రాంతాన్ని నిరవధికంగా ఆక్రమించుకోవడానికి అవకాశం ఇచ్చినట్లు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఒక నిరసనకు కేటాయించిన సమయం ముగిసిన తర్వాత ఇతర వర్గాలకు కూడా ఆ ప్రాంతాన్ని వినియోగించుకునే అవకాశం ఉండాలని

స్థానిక ఎన్నికల ఫలితాలు వస్తున్నాయి.. ఇది సుపరిపాలనకు దక్కిన విజయం

మొదటి పేజీ తరువాయి

నేను ఎప్పుడూ సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం ఇస్తాను" అని చంద్రబాబు స్పష్టం చేశారు. అర్నబ్ తుపాను సమయంలో మూడు రోజుల పాటు రాత్రింబవళ్లు సహాయక చర్యల్లోనే నిమగ్నమైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ.. "అనునిత్యం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికే పనిచేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఇప్పటికే వెలిగొండ ద్వారా నీటిని అందించాం. అమరావతి పనులు పరుగులు పెట్టిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ధ్వంసమైన రోడ్లను ఇప్పుడు నిర్మిస్తున్నాం" అని తెలిపారు. అయితే, అన్ని సమస్యలు




పరిష్కరించామని చెప్పడం లేదని, వారసత్వంగా వచ్చిన కొన్ని సమస్యలు ఇంకా ఉన్నాయని ఆయన అంగీకరించారు. ప్రజలకు సేవలందించే విషయంలో ఏమైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుంటామని హామీ ఇచ్చారు. కొందరు విమర్శలు చేస్తున్నా వాటిని పట్టించుకోకుండా ప్రజాసేవకే అంకితమయ్యామని చంద్రబాబు అన్నారు. "లబ్ధి పొందుతూ కూడా ఎగతాళి చేసేవారు ఉంటారు. కులాలు, మతాలు, మాకు ఓటు వేయని వారు అనే భేదాలు మేం చూడటం లేదు. అందరి కోసం పనిచేస్తున్నాం. ప్రజలు మెచ్చే పాలన అందించి, వారి ఇబ్బందులను దూరం చేయడమే మా లక్ష్యం" అని వివరించారు. ప్రజలు ఇదే విధంగా కూటమిని ఆశీర్వదించి, ప్రభుత్వానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తీరం దాటిన 'మురసు' తుపాను – కొన్ని గంటల పాటు భారీ వర్షాలు, ఈదురుగాలులు

మొదటి పేజీ తరువాయి

అప్రమత్తంగా ఉండాలని అధికారులను, ప్రజలను హెచ్చరించింది. సుమారు 7 గంటలపాటు 9 కిలోమీటర్ల వేగంతో తుపాను ముందుకు కదిలింది. ఉదయం మూడున్నర గంటల నుంచి ఐదున్నర గంటల మధ్య ఒంగోలు సమీపంలోని కొత్తపట్నం సమీపంలో తీరం దాటింది. నెల్లూరు – నర్సాపురం మధ్య ఒంగోలుకు సమీపంలో తీరాన్ని తాకిన ఈ తుపాను ఆ సమయంలో గంటకు 100 నుంచి 110 కి.మీ. వేగంతో గరిష్టంగా 120 కి.మీ. వేగంతో ఉరుములు, ఈదురుగాలులతో విరుచుకుపడింది. ప్రస్తుతం ఈ తుపాను దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతంలోనే ఉత్తర-వాయవ్య దిశగా పయనిస్తోంది. ఇవాళ ఉదయం మూడు గంటల సమయానికి తూర్పు దిశగా కేంద్రీకృతమై ఉంది. ఒంగోలుకు 30 కి.మీ, బాపట్లకు 40 కి.మీ, కావలికి 90 కి.మీ, మచిలీపట్నానికి 120 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. భూ ఉపరితలంతో రాపిడి, ఇతర వాతావరణ పరిస్థితుల కారణంగా తుపాను క్రమంగా బలహీనపడుతోంది. ఇవాళ సాయంత్రం 6 గంటలకు తుపాను మరింత బలహీనపడి తీవ్ర అల్పపీడనంగా మారుతుందని గంటకు 55 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో గాలి వీస్తుందని వాతావరణశాఖ హెచ్చరించింది. అలానే పశ్చిమ బంగాళాఖాతం, కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల్లో దట్టమైన మేఘాలు అలుముకున్నాయి. ఈ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. రంగంలోకి విపత్తు నిర్వహణ బృందాలు : తీరం వెంట సముద్రపు అలలు సాధారణం కంటే 0.5 నుంచి 1.0 మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడుతున్నాయి. ఇవి క్రమంగా తగ్గుముఖం పడతాయని ఐఎండీ వెల్లడించింది. ఒంగోలులో గాలి వేగం గంటకు 19 నాటికల్ మైళ్లుగా నమోదైంది. కావలి, నెల్లూరు, బాపట్ల ప్రాంతాలలోనూ మార్పులు నమోదయ్యాయి. తుపాను తీరాన్ని దాటినప్పటికీ, వర్షాలు, ఈదురుగాలుల ప్రభావం కొనసాగుతున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదని అధికారులు సూచించారు. సహాయక చర్యల కోసం 24 విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగాయి. మురసు తుపాను ప్రభావంతో బాపట్ల జిల్లాలో అత్యధికంగా 56.95 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 10,805 మంది పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణులను ముందస్తు జాగ్రత్తగా సమీప వైద్య కేంద్రాలకు తరలించారు. ప్రాథమిక లెక్కల ప్రకారం 30,661 హెక్టార్ల వరి, 21,474 హెక్టార్ల పత్తి, 605



హెక్టార్ల మొక్కజొన్న పంటలకు నష్టం జరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు విద్యుత్ శాఖ ప్రత్యేక బృందాల ఏర్పాటు చేశారు. సాగునీటి చెరువులు, రిజర్వాయర్లు, దిగువ ప్రాంతాల్లో వరద పరిస్థితులపై నిరంతర పర్యవేక్షిస్తున్నారు. తెగిపడిన విద్యుత్ తీగలు, నేలకొరిగిన చెట్లు, నీటితో నిండిన రహదారులకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచిస్తున్నారు. బలహీనమైన ఇళ్లు, పూరిళ్లు, రేకుల షెడ్లలో నివసించే వారు అధికారుల సూచనల మేరకు పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

కేసీఆర్ హయాంలో తెలంగాణ సొత్తును కొల్లగొట్టారు.. మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

ఏదులాపురం మున్సిపాలిటీ తెల్దారుపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.

మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తాం..

పొర్లు దండాలు పెట్టుకుంటూ ప్రతిపక్షాల నేతలు తమ ప్రభుత్వం గురించి విమర్శలు చేస్తున్నారని మంత్రి పొంగులేటి దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో రైతులు వరి సాగు వేస్తే ఉరే అన్నారని.. తమ ప్రభుత్వం అన్నదాతలు పండించిన పంటకు బోనస్ ఇచ్చి ఆదుకుందని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పేదింటికి సంక్షేమ



కార్యక్రమాలను అందజేస్తోందని వెల్లడించారు. తమ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. ఇప్పటికే 74 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. మళ్లీ మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తామని భరోసా కల్పించారు.

అన్ని గ్రామాల్లో భూసర్వే చేయాలి..

రాష్ట్రంలో 8 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలకు ఇచ్చామని మంత్రి పొంగులేటి తెలిపారు. 120 సంవత్సరాల క్రితం భూముల సర్వేలు జరిగాయని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి అంగుళం సర్వే చేసి భూములు ఉన్న వారికి పూర్తి భరోసా కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. పాలేరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో భూసర్వే చేయాలని కలెక్టర్‌ను ఆదేశించామని అన్నారు. మ్యాపులతో కూడిన సర్వేతో ఆధార్ ఎలా ఉందో.. భూదార్ కూడా అలానే ఉండేలా ప్రతి భూస్వామికి ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

వందలాది చిన్న సిటీలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాలి: ప్రధాని మోదీ పిలుపు

మొదటి పేజీ తరువాయి

దేవేంద్ర ఫడణవీస్ కూడా పాల్గొన్నారు. "మన పట్టణాలు కేవలం నివసించే ప్రదేశాలు మాత్రమే కాదు. అవి దేశ ఆర్థిక కార్యకలాపాలకు ప్రధాన కేంద్రాలు. మనం వందలాది చిన్న పట్టణాలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాల్సిన అవసరం ఉంది. ఈ దార్శనికతను మనస్సులో ఉంచుకునే ఈ ఏడాది అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ను ఆమోదించాం. ఈ ఫండ్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1 లక్ష కోట్ల నిధులను అందిస్తోంది. రానున్న సంవత్సరాల్లో దేశంలోని పట్టణాలకు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడమే దీని లక్ష్యం. ఇందుకోసం స్థానిక సంస్థలు, ప్రైవేటు రంగానికి చెందిన సహచరులు ముందుకు రావాలని నేను కోరుతున్నాను. మనమందరం ఒక మిషన్ మోడ్ లో కలిసి పనిచేయాలి."

మెట్రోతో ప్రాంతాల మధ్య అనుసంధానం

కొత్తగా ప్రారంభించిన మెట్రో ప్రాజెక్టుల వల్ల పుణెలోని కొత్త, పాత ప్రాంతాల మధ్య అనుసంధానం మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. "పుణె మెట్రోలో మరొక లైన్ ఈ రోజు ప్రారంభం కావడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. పదేళ్ల క్రితం, పుణెలో ఈ ప్రాజెక్టు మొదటి దశకు శంకుస్థాపన చేసే అవకాశం నాకు లభించింది. హింజావాడి, శివాజీనగర్ మధ్య మెట్రో సేవలు ప్రారంభం కావడంతో, పుణెలోని ఒక ప్రధాన ఐటీ హబ్ కు ఇప్పుడు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుంది. ఈ రోజు పనులు ప్రారంభమైన కొత్త లైన్ , పుణె పాత, కొత్త ప్రాంతాల మధ్య అనుసంధానాన్ని మరింత పటిష్టం చేస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.

కీలక రంగాలకు కేంద్రంగా పుణె

భారతదేశం అభివృద్ధిలో పుణె పాత్రను హైలెట్ చేస్తూ మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మహానగరం ఐటీ, ఆటోమోటివ్ , ఫార్మాస్యూటికల్స్ , స్టార్టప్ లు, ఆవిష్కరణలు, ఉత్పాదక రంగాలకు కేంద్రంగా ఎదుగుతోందని అన్నారు. "ఈ రోజు పుణె నగరం వికసిత్ భారత్ శక్తిని చాటుతోంది. ఐటీ, ఆటోమోటివ్ , ఫార్మాస్యూటికల్స్ నుంచి స్టార్టప్స్, ఆవిష్కరణలు, ఉత్పాదక రంగం వరకు అన్ని రంగాలకు కేంద్రంగా ఎదుగుతోంది. పుణె మన దేశ యువత కలలు, ఆకాంక్షల వేదిక. స్థానిక మెట్రో కనెక్టివిటీ బలోపేతం కావడం పుణె నగరాభివృద్ధికి సరికొత్త వేగాన్ని అందించనుంది" అని మోదీ అన్నారు.

ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం

మెట్రో లైన్ కోసం ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య నమూనా (పీపీపీ)ను అనుసరించినట్లు ప్రధాని మోదీ చెప్పారు. "ఈ మెట్రో ప్రాజెక్టు ప్రభుత్వ-ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో నిర్మించారు. ఇది దేశ పురోగతిని మరింత వేగవంతం చేసే విజయవంతమైన నమూనా. మిత్రులారా, ఈ రోజు భారతదేశంలోని ప్రతి పౌరుడు, యువతీ యువకులు వికసిత్ భారత్ నిర్మాణానికి పూర్తి అంకిత భావంతో పనిచేస్తున్నారు" అని ప్రధాని మోదీ అన్నారు.



మెట్రోలను భారీగా విస్తరించాం!

గడచిన 10-12 ఏళ్లలో భారతదేశ మెట్రో నెట్ వర్క్ విస్తరణ గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "2014లో 248 కి.మీ ఉన్న మెట్రో నెట్ వర్క్ ప్రస్తుతం దాదాపు 1,200 కి.మీ మేర పెరిగింది. 2014లో మెట్రో సేవలు కేవలం 5 నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండేవి. కానీ నేడు దేశవ్యాప్తంగా 26 నగరాల్లో మెట్రో నడుస్తోంది. ఇప్పుడు ప్రతిరోజూ కోటి మందికి పైగా ప్రజలు మెట్రోల్లో ప్రయాణిస్తున్నారు" అని మోదీ పేర్కొన్నారు. మోదీ ప్రారంభించిన ఈ పుణె మెట్రో లైన్- 'పింక్ లైన్ మాన్ , డిస్ట్రిక్ట్ కోర్ట్ మెట్రో స్టేషన్లను కలుపుతుంది. ఈ కారిడార్ హింజేవాడి ఐటీ హబ్ , శివాజీనగర్ మధ్య మెట్రో కనెక్టివిటీని అందిస్తుంది. దీని వల్ల రోజూ వేలాది మందికి ప్రయాణం మరింత సులువు అవుతుంది.

ఇరు దేశాల మధ్య సంబంధాలు కాలపరీక్షకు తట్టుకుని నిలబడ్డాయ్

మొదటి పేజీ తరువాయి

భారత్- రష్యా మధ్య ఉన్న సంబంధాలను బయటి శక్తులు మార్చలేవని రష్యా తెలిపింది. ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు మారుతున్నప్పటికీ ఇరు దేశాల సంబంధాలు కాల పరీక్షకు తట్టుకుని నిలబడ్డాయని పేర్కొంది. భారత్-రష్యా సంబంధాలు కేవలం కొన్ని దశాబ్దాల దౌత్య ఒప్పందాలకే పరిమితం కాలేదని, శతాబ్దాల నాటి ప్రజల మధ్య సంబంధాల్లో ఇవి బలంగా నాటుకుపోయాయని అభిప్రాయపడింది. దిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరిగిన రష్యన్ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న ఇండియాలోని రష్యా రాయబార కార్యాలయ ప్రతినిధి పెట్రో సిజోవ్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

గాంధీ, టాల్‌స్టాయ్ లేఖల గురించి ప్రస్తావన

భారత్- రష్యాల సుదీర్ఘ చారిత్రక సంబంధానికి నిదర్శనంగా మహాత్మా గాంధీ, ప్రముఖ రష్యన్ రచయిత లియో టాల్‌స్టాయ్ మధ్య జరిగిన లేఖల మార్పిడిని ప్రస్తావించారు, ఇండియాలోని రష్యా రాయబార కార్యాలయ ప్రతినిధి పెట్రో సిజోవ్. భారత జాతిపిత మహాత్మా గాంధీ టాల్‌స్టాయ్‌ను తన గురువుగా భావించేవారని అన్నారు. వీరిద్దరూ ఎప్పుడూ ప్రత్యక్షంగా కలుసుకోకపోయినా లేఖల ద్వారా ఎంతో అనుబంధాన్ని పంచుకున్నారని స్పష్టం చేశారు. ఇది ఇరు దేశాల మధ్య ఉన్న ప్రజల సంబంధాలకు ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. రష్యాలో ఇండియన్ సినిమాలకు, భారత్‌లో రష్యన్ బ్యాలెట్ నృత్యానికి ఉన్న ఆదరణ ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో సాంస్కృతిక మార్పిడి ఎంత విడదీయరాని భాగమో తెలియజేస్తుందని అభిప్రాయపడ్డారు. రష్యా- భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 80 ఏళ్ల పూర్తైన సందర్భంగా ఇండియాలో పలు సంగీత, కళాత్మక, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని తమ దేశం యోచిస్తోందని వెల్లడించారు.

'మా సంస్కృతిని భారతీయ యువతకు పరిచయం చేస్తున్నాం'



ఇదిలా ఉండగా, భారత్‌లో రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ సతీమణి దయానా అలిపోవా సైతం ఇరు దేశాల సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారిక ప్రభుత్వ సంబంధాల కంటే సాంస్కృతిక దౌత్యం ప్రజలకు మరింత చేరువవుతుందని అభిప్రాయపడ్డారు. ఇది ఒకరితో ఒకరు నేరుగా కనెక్ట్ అయ్యే బంధాన్ని ఏర్పరుస్తుందని పేర్కొన్నారు. లైవ్ పెర్ఫార్మెన్స్‌ల ద్వారా భారతీయ యువతకు తమ సంస్కృతిని పరిచయం చేయడానికి రష్యా ప్రయత్నాలు చేస్తోందన్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాల్లో భారతీయ యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి దిల్లీలోని పాఠశాలలతో కలిసి పనిచేస్తోందని చెప్పారు.

అమెరికా సాయాన్ని కోరిన జెలెన్‌స్కీ

ఉక్రెయిన్‌లోని కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని రష్యా సోమవారం రాత్రి జరిపిన భారీ దాడుల్లో 29 మంది మరణించగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ క్రమంలో మాస్కో చర్యలను గమనించి, కీవ్ వైమానిక రక్షణకు మరింత మద్దతు పెంచాలని అమెరికాకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ విజ్ఞప్తి చేశారు. గగనతలాన్ని రక్షించుకోవడానికి ఉక్రెయిన్‌కు నిరంతర సహాయం అవసరమని అన్నారు. నిజాయతీ, విశ్వసనీయమైన ప్రక్రియ ద్వారా శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలని అగ్రరాజ్యానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో జెలెన్‌స్కీ పోస్ట్ పెట్టారు. "సోమవారం రాత్రి ఉక్రెయిన్‌పై రష్యా 89 డ్రోన్లు, 17 బాలిస్టిక్ క్షిపణులు, 59 క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించింది. ప్రధానంగా పలు ప్రాంతాల్లోని విద్యుత్ కేంద్రాలు, సబ్‌స్టేషన్లతో సహా ఇంధన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంది. దీంతో ఉక్రెయ

అనంత సూర్య తెలుగువార

యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పరమేష్ డాక్టర్ సాయి సుమత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆశాడే మిట్టింగ్

యాడికి అనంత సూర్య ప్రతినిధి నవంబర్ (3): జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మనోజ్ గారి ఆదేశాల మేరకు యాడికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశాడే మీటింగ్ నందు ఆశా కార్యకర్తలకు కచ్చితంగా ప్రతిరోజు ఫీవర్ సర్వే నిర్వహించాలని తెలియజేయడం జరిగినది



అలాగే గ్రామములలో ఎక్కువ జరాలు ఉన్నచో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ తెలియజేయాలని తెలపడం జరిగినది ఎక్కడైనా గ్రామంలో మంచినీటి పైపు లీకేజ్ అయినను దిబ్బలు ఉన్నచో ఏఎన్ఎం ద్వారా పంచాయతీ కార్యదర్శి కి చెప్పి అది త్వరగా సరిచేయాలని తెలియజేయడం జరిగినది అలాగే ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే గురించి గ్రామం నందు ప్రజలకు దాని ఆవశ్యకత గురించి వివరించవలెనని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు పి హెచ్ ఎన్ శోభకుమారి ఫిమేల్ సూపర్వైజర్ మేరీ విజయ్ కుమారి ఎం పి హెచ్ ఏ ఎఫ్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఏర్పాట్లకు స్థలాల పరిశీలన సిఐ ఆర్ శ్రీనివాసులు

యాడికి అనంత సూర్య ప్రతినిధి నవంబర్ (3) : యాడికి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈ నెల 5వ తేదీన అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు యాడికిలోని అనువైన స్థలాలను సీఐ ఆర్. శ్రీనివాసులు, ఈవో గీత పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లలో భాగంగా స్థలాల అనుకూలతను పరిశీలిస్తూ, సంబంధిత ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ పరిశీలన చేపట్టారు.



కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ గా బుట్నా లక్ష్మి తిమ్మరాజు ఘన విజయం

- 11,576 ఓట్ల భారీ మెజారిటీ...



కళ్యాణదుర్గం, నవంబర్ 3. (అనంత సూర్య): కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి బుట్నా లక్ష్మి తిమ్మరాజు గారు 11,576 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు.

పార్టీల వారీగా ఓట్ల వివరాలు:

తెలుగుదేశం పార్టీ కూటమి – 18,752 ఓట్లు

వైఎస్సార్ సీపీ – 7,176 ఓట్లు

కాంగ్రెస్ పార్టీ – 356 ఓట్లు

నోట – 563 ఓట్లు

చెల్లని ఓట్లు – 261

11,576 ఓట్ల భారీ మెజారిటీతో టీడీపీ కూటమి అభ్యర్థి విజయకేతనం ఎగురవేశారు.

చివరి రోజు విస్తృతంగా సాగిన పరిటాల సునీత ఎన్నికల ప్రచారం

జన జాతర మధ్య సాగిన ఎన్నికల ప్రచారం

అనంతపురం, నవంబర్ 3 అనంత సూర్య : రాప్తాడు నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార పర్వం చివరి రోజు ముమ్మరంగా సాగింది. ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రజల నుంచి అనూహ్యమైన జనస్పందన, ఘన స్వాగతం లభించడంతో నియోజకవర్గమంతా టీడీపీ విజయం ఖాయమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. చివరి రోజు ప్రచారంలో భాగంగా రామగిరి, అనంతపురం రూరల్ మండలాల్లో భారీ ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించారు. ప్రచారంలో భాగంగా రామగిరి మండలం, పేరూరు గ్రామంలో నిర్వహించిన భారీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార ర్యాలీలో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. రామగిరి మండల జడ్పీటీసీ అభ్యర్థి బైనేని శిరీష, పేరూరు ఎంపీటీసీ-1 అభ్యర్థి వడ్డే లక్ష్మీదేవి గార్లను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతపురం రూరల్ మండలం, రాచానపల్లి పంచాయతీ పరిధిలోని సిండికేట్ నగర్ లో వెలసిన శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సిండికేట్ నగర్, కామారుపల్లి, పాపంపేట, ఆకుతోటపల్లి, కందుకూరు గ్రామాలలో ముగింపు ప్రచారం హోరెత్తింది. ఆయా గ్రామాల్లో కూటమి తరఫున పోటీ చేస్తున్న అనంతపురం రూరల్ మండల జడ్పీటీసీ అభ్యర్థి ఎం.మాధవి, రాచానపల్లి ఎంపీటీసీ-1 అభ్యర్థి రమ్య, రాచానపల్లి ఎంపీటీసీ-2 అభ్యర్థి నల్లమ్మ, కామారుపల్లి ఎంపిటిసి అభ్యర్థి బోయ యల్లప్ప, ఏ.నారాయణపురం ఎంపీటీసీ-4 (జనసేన) అభ్యర్థి రాపా రాధ, ఏ.నారాయణపురం ఎంపీటీసీ-5 (బీజేపీ) అభ్యర్థి చైతన్య కిషోర్, ఏ.నారాయణపురం ఎంపీటీసీ-6 అభ్యర్థి కుమ్మరి రామాంజనేయులు, ఏ.నారాయణపురం ఎంపీటీసీ-7 అభ్యర్థి రావూరి శ్రీలేఖ, ఆకుతోటపల్లి ఎంపీటీసీ-1 అభ్యర్థి ఈడిగ



మేకల వెంకట చలపతి, కందుకూరు ఎంపీటీసీ-2 అభ్యర్థి బండారు సుబ్బమ్మ గార్లను అఖండ మెజారిటీతో గెలిపించాలని సునీత పిలుపునిచ్చారు. అలాగే ఇప్పటికే ఏకగ్రీవమైన ఆకుతోటపల్లి ఎంపీటీసీ-2 అభ్యర్థి పోలా వీణాప్రియ, కందుకూరు ఎంపీటీసీ-1 అభ్యర్థి ఓబిలేసుల పరిధిలోని ఓటర్లంతా జడ్పీటీసీ అభ్యర్థి మాధవి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కామారుపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై చిన్నంపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు ముఖ్య వైసిపి కార్యకర్తలు వైసిపిని వీడి, ఎమ్మెల్యే సునీత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ వైసిపి అడ్డగోలు విమర్శలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేళ్ల కాలంలో రాప్తాడు నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో మె-ుత్తం అభివృద్ధి చేసి చూపించామని స్పష్టం చేశారు. రోడ్లు, తాగునీరు, సాగునీరు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఇండస్ట్రియల్ పార్కులు, విలేజ్ క్లినిక్‌ల నిర్మాణంతో



పల్లెల రూపురేఖలు మార్చామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీతో ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని చేర్చామని వివరించారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని, నియోజకవర్గాన్ని సర్వనాశనం చేసి, రూపాయి అభివృద్ధి చేయని వైసిపి నాయకులు ఈరోజు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేసిన ఈ రికార్డు స్థాయి ప్రగతిని చూసి ఓర్వలేక వైసిపి నాయకులు అడ్డగోలుగా, అసత్య విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గత పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసిపికి ఈ స్థానిక ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలంతా కలిసి మ-ోసారి గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

శెట్టూరు మండలంలో విద్యార్థులకు ప్రభుత్వ వైద్యులు

డాక్టర్ కుసుమ మరియు పిహెచ్ ఎన్ భాగ్యలక్ష్మి దోమతెరల పంపిణీ...

శెట్టూరు, నవంబర్ 3.(అనంత సూర్య): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా సరఫరా చేస్తున్న దోవ-ుతెరలను జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మనోజ్ వారి ఆదేశాల మేరకు మంగళవారం శెట్టూరులో పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వ బీసీ హాస్టల్ విద్యార్థులకు, ఏపీ మోడల్ స్కూల్ మరియు కస్తూరిబా స్కూల్ నందు గల బాలికల హాస్టల్ విద్యార్థులకు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ తిరుపాలయ్య వారు, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కుసుమ మరియు పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి . వారి



ఆధ్వర్యంలో దోమతెరలను పంపిణీ చేశారు. దోవ-ుతెరలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వాడాలని, తద్వారా దోమల కాటు నుండి రక్షణ పొంది మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోదకాలు మరియు మెదడు వాపు వంటి ప్రాణాంతక వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ క్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం ఫిరోజ్ ఖాన్, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అనుమాయమ్మ, కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్. లలిత, వార్డెన్లు, హెల్త్ అసిస్టెంట్స్ నటరాజు, మహమ్మద్ గౌస్, రామాంజనేయులు, ఆశా కార్యకర్తలు శైలమ్మ, కుళ్లాయమ్మ మరియు మణి పాల్గొన్నారు.

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి 62 వార్డుల అభ్యర్థుల తుది ఫలితాలు

S No	Election Ward	Completed at	Rounds	Ballots counted	Winner	Party	Votes	Margin
1	1	03-11-2026 17:20	03-Mar	2,692	J. Rajendra Prasad	TDP	1,252	474
2	2	03-11-2026 18:20	04-Apr	3,217	Singarayani Sarojamma	TDP	1,346	303
3	3	03-11-2026 16:27	03-Mar	2,567	Sri Dasari Krishnamurthy	YSRCP	1,562	631
4	4	03-11-2026 15:34	02-Feb	1,347	Dasari Kamala	TDP	750	200
5	5	03-11-2026 19:04	02-Feb	1,614	Kogatam Sridevi	YSRCP	1,111	615
6	6	03-11-2026 17:35	02-Feb	1,873	Krishnam Prasanna Lakshmi	TDP	1,241	730
7	7	03-11-2026 19:08	03-Mar	2,701	P. Satish Gajapathi Raju	TDP	1,462	316
8	8	03-11-2026 17:34	03-Mar	2,455	T. Swathi	TDP	1,668	931
9	9	03-11-2026 17:40	04-Apr	3,344	Bayapa Reddy Gari Radha	YSRCP	1,973	725
10	10	03-11-2026 16:52	03-Mar	2,592	T Reddy Eswari	TDP	1,668	864
11	11	03-11-2026 16:40	03-Mar	2,866	Kanta Devi	TDP	1,014	73
12	12	03-11-2026 16:12	03-Mar	2,655	Singarayani Syamala	JSP	1,448	338
13	13	03-11-2026 16:35	03-Mar	2,529	K VIJAYKUMAR	TDP	1,105	359
14	14	03-11-2026 16:36	03-Mar	2,354	T ANASUYAMMA	TDP	1,249	212
15	15	03-11-2026 16:36	03-Mar	2,088	AKULETI MAHESWARI	TDP	1,349	676
16	16	03-11-2026 17:31	03-Mar	2,980	Bandi Rajeswari	TDP	1,238	100
17	17	03-11-2026 15:19	02-Feb	1,494	Paduchuri Bhavani ravi kumar	JSP	973	501
18	18	03-11-2026 16:16	02-Feb	1,573	Chitrala Rajesh Kumar	BJP	967	427
19	19	03-11-2026 16:52	03-Mar	2,603	Sukesh Chinthakayala	YSRCP	1,572	602
20	20	03-11-2026 15:51	02-Feb	1,705	Chinthakunta Naga vineetha	YSRCP	1,035	391
21	21	03-11-2026 16:12	02-Feb	1,236	Venkata Sai Narravula	JSP	664	144
22	22	03-11-2026 16:42	03-Mar	2,546	Govindareddy Aiswarya	YSRCP	1,361	220
23	23	03-11-2026 17:28	03-Mar	2,617	Imran Shaik	Independent	840	104
24	24	03-11-2026 17:41	03-Mar	2,078	Bandaru Chamundeswari	TDP	1,289	579
25	25	03-11-2026 18:53	04-Apr	3,200	SONIYA R	TDP	1,785	714
26	26	03-11-2026 16:09	03-Mar	2,493	C RAMALAKSHMI	YSRCP	1,220	26
27	27	03-11-2026 18:05	03-Mar	2,566	DEVARAKONDA SULOCHANA	YSRCP	1,488	511
28	28	03-11-2026 16:01	02-Feb	1,839	MADAKASIRA SREENIVASULU KRISHNA NAVYA	YSRCP	865	212
29	29	03-11-2026 16:45	02-Feb	1,635	KONDREDDY GARI BARATI	YSRCP	972	342
30	30	03-11-2026 18:43	03-Mar	2,056	VENNAM SIVARAMI REDDY	YSRCP	1,052	101
31	31	03-11-2026 18:29	02-Feb	1,837	SHIVA SHANKAR NAIDU B	TDP	1,005	201
32	32	03-11-2026 19:40	02-Feb	1,146	K KAUSAR	JSP	567	76
33	33	03-11-2026 17:20	03-Mar	2,828	GUNDLAMADUGU NARAYANAMMA	TDP	1,705	630
34	34	03-11-2026 16:40	03-Mar	2,664	SARIPUTI RAMANA	TDP	1,740	1,019
35	35	03-11-2026 16:58	03-Mar	2,476	BANGI NAGENDRA	TDP	1,435	598
36	36	03-11-2026 16:04	02-Feb	1,325	TALARI GNANESWAR	YSRCP	771	226
37	37	03-11-2026 15:28	02-Feb	1,255	VANARASA BALARAM RAO	YSRCP	759	276
38	38	03-11-2026 17:35	01-Jan	989	KANUMUKKALA SANDEEP KUMAR	YSRCP	555	125
39	39	03-11-2026 18:05	03-Mar	2,481	S CHANDRA SEKHAR	YSRCP	1,575	719
40	40	03-11-2026 16:24	03-Mar	2,045	K SNEHA	TDP	1,259	524
41	41	03-11-2026 16:39	03-Mar	2,489	MANGALA JYOTHI	TDP	1,252	283
42	42	03-11-2026 16:40	02-Feb	1,659	GOLLA SUDHAKAR	TDP	1,072	531
43	43	03-11-2026 16:40	02-Feb	1,796	PARIMI RAJA RAO	TDP	1,275	790
44	44	03-11-2026 17:08	02-Feb	1,642	Siddvatam Nihar reddy	YSRCP	829	82
45	45	03-11-2026 16:52	02-Feb	1,461	Komma Anil Kumar Reddy	YSRCP	871	327
46	46	03-11-2026 17:32	02-Feb	1,618	Khajavali Shaik	YSRCP	831	82
47	47	03-11-2026 17:45	02-Feb	1,438	Gangireddy gari Srinivasa Reddy	YSRCP	771	220
48	48	03-11-2026 15:12	02-Feb	1,957	B Sangitha	TDP	1,092	281
49	49	03-11-2026 16:39	02-Feb	2,174	Arifa shaik	YSRCP	1,207	301
50	50	03-11-2026 15:48	02-Feb	1,575	Nalubolu Sree lakshmi	TDP	889	291
51	51	03-11-2026 16:04	02-Feb	1,864	Murali krishna kumar	JSP	959	128
52	52	03-11-2026 17:06	03-Mar	2,289	DALAVI KUMAR	TDP	1,116	2
53	53	03-11-2026 16:30	03-Mar	2,787	K V TEJESH KUMAR	JSP	1,462	242
54	54	03-11-2026 17:43	03-Mar	2,498	C SARALA	TDP	945	229
55	55	03-11-2026 15:48	02-Feb	1,597	K E MADHU SUDHAN GOWD	Independent	656	107
56	56	03-11-2026 16:52	02-Feb	1,967	Gangana Lakshmi Reddy	TDP	1,065	204
57	57	03-11-2026 17:14	03-Mar	2,237	Putta Keerthana	Independent	908	196
58	58	03-11-2026 17:22	03-Mar	2,304	D.Nagarathna	TDP	1,215	194
59	59	03-11-2026 17:24	02-Feb	1,722	Boya Harsha Vardhan Babu	Independent	802	277
60	60	03-11-2026 16:28	03-Mar	2,363	Desetti Adamma	TDP	1,199	562
61	61	03-11-2026 16:42	03-Mar	2,194	D.Jayamma	TDP	1,132	103
62	62	03-11-2026 16:49	03-Mar	2,455	Guru Bindu Priya	YSRCP	982	130

అనంతపురం మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ తొలి విజయం..

50వ వార్డులో 291 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి శ్రీలక్ష్మి గెలుపు



నమస్తే సీమాంధ్ర న్యూస్ అనంతపురం, నవంబర్ 03: అనంతపురం నగర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం పార్టీ తొలి విజయాన్ని నమోదు చేసింది. నగరంలోని 50వ వార్డులో టీడీపీ అభ్యర్థి శ్రీలక్ష్మి 291 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ వార్డులో స్థానిక టీడీపీ నాయకుడు మధు రాయల్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలతో మమేకమై అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారు. తన ప్రచారానికి స్పందించి శ్రీలక్ష్మిని గెలిపించిన వార్డు ప్రజలకు మధు రాయల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆదరణతో విజయం సాధించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

పులివెందుల మున్సిపల్ చైర్మన్‌గా తూగుట్ల గీత కుమారి ఎన్నిక

కడప, అనంత సూర్య ప్రతినిధి, నవంబర్ 3: పులివెందుల మున్సిపాలిటీ చైర్మన్‌గా తూగుట్ల గీత కుమారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె తన విజయాన్ని తెలుగుదేశం పార్టీ పసుపు సైన్యానికి, తనకు అండగా నిలిచిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం కల్పించిన పార్టీ అధిష్ఠానానికి, సహకరించిన కూటమి నాయకులకు, కౌన్సిలర్లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమ-యంలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్త విజయానికి తోడ్పడ్డారని పేర్కొన్నారు. పులివెందుల



మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని గీత కుమారి వెల్లడించారు. పట్టణంలో మౌలిక సదుపా-యాల కల్పన, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ విజయం తన ఒక్కరిదే కాదని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల సమష్టి కృషి ఫలితమని పేర్కొంటూ, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

అనంత సూర్య తెలుగువార

మాజీ సైనికులు,పోలీసు సిబ్బందికి ఆహ్వానం

గుడిపాల,నవంబర్ 3(అనంత సూర్య):ఈ నెల 5వ తేదీన జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధుల నిర్వహణకు ఆసక్తి గల మాజీ సైనికులు, స్పెషల్ పోలీస్ అధికారులు (ఎస్పీఓలు),పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బంది, ఎన్‌సీసీ సిబ్బంది ముందుకు రావాలని గుడిపాల పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ కె. రామమోహన్ కోరారు.ఎన్నికల విధుల్లో పాల్గొనడానికి ఆసక్తి, సంసిద్ధత కలిగిన వారు వెంటనే గుడిపాల పోలీస్ స్టేషన్‌లో తనను సంప్రదించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు ముందుకు వచ్చే వారికి రోజువారీ గౌరవ వేతనం ముందుగానే చెల్లించనున్నట్లు తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగస్వాములై విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎస్ఐ కె. రామమోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కూటమి విజయం చారిత్రాత్మకం! చిత్తూరు ప్రజలకు ఎంపీ కృతజ్ఞతలు

చిత్తూరు,నవంబర్ 3 (అనంత సూర్య):చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్‌గా కూటమి అభ్యర్థి కటారి హేమలత విజయం సాధించడం చారిత్రాత్మకమని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు పేర్కొన్నారు. మేయర్‌గా ఎన్నికైన హేమలతకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ విజయానికి కృషి చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంపై విశ్వాసంతో కూటమికి మద్దతు తెలిపిన చిత్తూరు నగర ప్రజలకు, చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ చిత్తూరు సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఎంపీ స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఐటీఐలో ఉచిత నైపుణ్య శిక్షణ

చిత్తూరు,నవంబర్ 3 (అనంత సూర్య):చిత్తూరు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కింద యువతకు మూడు నెలల పాటు ఉచిత నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రవీంద్ర రెడ్డి తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల యువత ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ అసెంబ్లీ ఆపరేటర్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్స్ రంగానికి సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానంతో పాటు ప్రాయోగిక నైపుణ్యాలను నేర్పించనున్నట్లు వివరించారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వ పథకం కింద గుర్తింపు పొందిన ధ్రువపత్రం అందజేయనున్నట్లు వెల్లడించారు.చిత్తూరు జిల్లా, పరిసర ప్రాంతాలకు చెందిన అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సీట్లు పరిమితంగా ఉన్నందున ముందుగానే పేర్లు నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.మరిన్ని వివరాలు, రిజిస్ట్రేషన్ కోసం వి. మంజులాదేవి (7396631623), ఎన్. చిరంజీవి (8500384812), ఎన్. రూపేష్ (9160940479) నంబర్లను సంప్రదించాలని కోరారు.

సెల్‌ఫోన్ల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి




చిత్తూరు,నవంబర్ 3 (అనంత సూర్య):నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు చిన్న వయస్సు నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి భారతి సూచించారు. మంగళవారం చిత్తూరు ప్రభుత్వ ఐటీఐ సమీపంలోని నారాయణ విద్యాసంస్థలో న్యాయ సేవా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు వీలైనంత దూరంగా ఉండాలని, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలను ఉపయోగించేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని భారతి సూచించారు. సామాజిక మాధ్యమాల్లో పరిచయమైన వ్యక్తులను గుడ్డిగా నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. యువత మత్తుపదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రజలు తమ ప్రాథమిక హక్కుల గురించి తెలుసుకుని దోపిడీకి గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.బాల్యవివాహాల నిరోధక చట్టం, ఉచిత న్యాయ సహాయం, పౌరుల హక్కులు, ప్రకృతి వనరుల పరిరక్షణ తదితర అంశాలపై ఆమె విద్యార్థులకు వివరించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఏకాంబరం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా షేక్ అర్షియా భాను విజయం అధికారుల చేతుల మీదుగా గెలుపు ధ్రువీకరణ పత్రం స్వీకరణ



కదిరి, అనంత సూర్య ప్రతినిధి, నవంబర్ 3: కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా విజయం సాధించిన షేక్ అర్షియా భాను అధికారుల నుంచి గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని (డిక్లరేషన్ ఫారం) అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విజయం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్‌గా మేకల ఈశ్వర్ ఘన విజయం



పుట్టపర్తి, అనంత సూర్య ప్రతినిధి, నవంబర్ 3: పుట్టపర్తి మున్సిపల్ ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కూటమి బలపరిచిన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బోయ మేకల ఈశ్వర్ ఘన విజయం సాధించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అవినాష్‌పై 1,577 ఓట్ల మెజారిటీతో గెలుపొంది మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మేకల ఈశ్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మున్సిపల్ చైర్మన్‌గా సేవ చేసే అవకాశం కల్పించిన జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి సహకరించిన జనసేన నాయకులు తొట్ల గంగాధర్, పత్తి చంద్రశేఖర్, టీడీపీ నాయకులు రామ్, లక్ష్మణ్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అత్యధిక మెజారిటీతో తనను గెలిపించిన పుట్టపర్తి పట్టణ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు ఉన్న నమ్మకమే తన విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. పుట్టపర్తి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. పట్టణంలో మెరుగైన రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ, ప్రతి వీధిలో వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తింపు పొందిన పుట్టపర్తికి వచ్చే భక్తులు, పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తానన్నారు. యువత, మహిళలు, వ్యాపారులు, పేద ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పుట్టపర్తిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని మేకల ఈశ్వర్ వెల్లడించారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

డీఎంహెచ్‌ఓ డాక్టర్ నాగ శశిభూషణ్ రెడ్డి

గుడిపాల,నవంబర్ 3 (అనంత సూర్య):గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చిత్తూరు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ నాగ శశిభూషణ్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, గదులను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, పరిసరాల పరిశుభ్రతను సమీక్షించారు. వైద్య సేవలు, పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం పీహెచ్‌సీ ప్రాంగణంలో ఆశా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఐదేళ్లలోపు చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలను నిరంతరం



పర్యవేక్షించాలని సూచించారు. పిల్లల్లో పోషకాహార లోపం తలెత్తకుండా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అర్హులైన చిన్నారులందరికీ నిర్ణీత సమయంలో టీకాలు వేయించాలని ఆదేశించారు.రోగుల పట్ల ఆప్యాయతతో వ్యవహరిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవల పట్ల ప్రజల్లో కనీసం 90 శాతం సానుకూల దృక్పథం, సంతృప్తి కలిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సంధ్య, డాక్టర్ చంద్ర మహేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాల సూర్యనారాయణ, డీసీఎం మూర్తి, హెల్త్ సూపర్‌వైజర్ విజయ, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిపాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక..

యువతకు ఉపాధి, గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తా - మమతశ్రీ హామీ!

గుడిపాల,నవంబర్ 3 (అనంత సూర్య): గుడిపాల మండల జడ్పీటీసీ టీడీపీ కూటమి అభ్యర్థి ఆర్.ఎం. మమతశ్రీ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతం చేశారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానంలో విజయం సాధించడమే లక్ష్యంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులతో కలిసి మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం సుడిగాలి పర్యటన చేపట్టి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఓటర్లను నేరుగా కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.వసంతాపురం సెగ్మెంట్ పరిధిలోని కమ్మతిమ్మాపల్లిలో ప్రచార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మమతశ్రీతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ గ్రామాల్లో పర్యటించి ప్రజలను కలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి స్థానిక సమస్యలు, గ్రామాల అభివృద్ధికి సంబంధించిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా కల్పించారు. ప్రచారంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని కూటమి అభ్యర్థుల తరపున ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా మమతశ్రీ మాట్లాడుతూ జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఓటర్లు తమ రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గుడిపాల మండల ప్రజలు తనపై చూపిస్తున్న అభిమానం, ఆదరణకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ప్రజలు తనకు అందిస్తున్న ప్రోత్సాహం, మద్దతును ఎప్పటికీ మరువబోనని,



వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.గుడిపాల మండలాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మమతశ్రీ హామీ ఇచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతానని వివరించారు.ముఖ్యంగా మండలంలోని యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా అవసరమైన కార్యక్రమాలను ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చారు. మహిళల సంక్షేమం, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తానని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. ప్రజాప్రతినిధిగా అవకాశం కల్పిస్తే మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని మమతశ్రీ వివరించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ గ్రామాల అభివృద్ధికి కూటమి అభ్యర్థులకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. గ్రామాల అభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ప్రతిమ, టీడీపీ నాయకులు సుబ్బానాయుడు, సీకే లావణ్య, మాజీ ఎంపీపీ దీపశ్రీ, అనిల్, శింబు తదితరులు పాల్గొన్నారు. టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థులు చీలాపల్లి నుంచి మంజుల, వసంతాపురం నుంచి మేనక ప్రేమ్ కుమార్, 197 రామాపురం నుంచి గుణశేఖర్, నారగల్లు నుంచి ఉమ్మడి జనసేన అభ్యర్థి రాణి తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో గ్రామాల్లో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. వివిధ గ్రామాల్లో నాయకులు, కార్యకర్తల పర్యటనలతో ఎన్నికల సందడి నెలకొంది. అభ్యర్థులు ఓటర్లను కలుసుకుంటూ తమ ప్రచార కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405